01ATP06F_01ATP06F.qxd 06-10-2025 PM 11:34 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 07 అక్టోబర్ 2025 పేజీలు : 04


# స్వచ్ఛత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం





సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



స్టాల్స్ ను పరిశీలిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

**పుట్టపర్తి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించడం ద్వారా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తోనే మన ఆరోగ్యాలు బాగుంటాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక బ్రాహ్మణపల్లి రోడ్డు లోని శిల్పారామం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర 2025 కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛత అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మనం అనారోగ్య బారిన పడకుండా మన వ్యక్తిగత పరిశుభ్రత, విసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. పచ్చుదనాన్ని పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై వివరించారు. తల్లి పేరు న మొక్కను నాటి పరిరక్షించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత లేని కారణంగా అనేక వ్యాధులు సూపడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ బారిన పడకుండా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలని అన్నారు. స్వచ్ఛతకు ఆరోగ్యానికి ఎంతో దగ్గర సంబంధం ఉందని ఆరోగ్యాలను బాధ్యతగా కాపాడుకోవాలని అన్నారు. స్వచ్ఛత అవార్డుల ప్రధాన ఉత్సవంలో అవార్డు గ్రహీతలు చేసిన సేవలు ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. బిజిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో అందరి భాగస్వామ్యంతోనే జిల్లాకు రెండు రాష్ట్రస్థాయి అవార్డులు, 47 జిల్లాస్థాయి అవార్డులు వచ్చాయని అన్నారు. అందరి భాగస్వామ్యంతోనే జిల్లాకు అవార్డులు దక్కాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని మానివేయాలని, ప్లాస్టిక్ వాడటం వల్ల పర్యావరణానికి ఎంతో హాని జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రజలు తడి చెత్త తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా చేసి చెత్త దిబ్బ నందు బాధ్యతగా వేయాలని అన్నారు. మనమందరం వ్యక్తిగత పరిశుభ్రతను పరిసరాల పరిశుభ్రతను పాటించి అనారోగ్య పాలు కాకుండా ఉండాలన్నారు. ప్లాస్టిక్ ఫ్రీ పుట్టపర్తిగా తీర్చిదిద్దాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అన్నారు. ప్లాస్టిక్ ఆడటం వల్ల పర్యావరణం, వ్యక్తిగత ఆరోగ్యం పాడవుతాయని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో ప్లాస్టిక్ వాడకాన్ని మాని పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి

మిగతా 3లో...











# లేడీ హోమ్ మినిస్టర్ పాలనలోనే..లేడీ హోంగార్డుకు రక్షణ ఏది..!

- ❖ కూటమి ప్రభుత్వంలో మహిళ పోలీసులకు భద్రత కరువు
- ❖ వెంటనే కారణమైన వారిని అరెస్టు చేయాలి
- ❖ హోంగార్డు కుటుంబానికి న్యాయం చేయాలి
- ❖ పోలీస్ స్టేషన్ ఎదుట మాజీ మంత్రి ఉషశ్రీ ధర్నా ,సిఐతో వాగ్వివాదం
- ❖ రాజకీయ రంగు పులుముకున్న హోంగార్డు ప్రియాంక ఆత్మహత్యాయత్న ఘటన
- ❖ గోరంట్ల సిఐ టార్గెట్గా.... మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ వ్యాఖ్యలు



పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న మాజీమంత్రి



సిఐతో వాగ్వాదం చేస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీ

**గోరంట్ల అక్టోబర్ 6 ప్రభాతవార్త**

గోరంట్ల పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా పని చేస్తున్న ప్రియాంక బాయి నీ ఇద్దరు డ్రైవర్లు వేధిస్తున్నారని సెల్ఫీ వీడియోలో సూపర్ వాస్ మోల్ మందులు సేవిస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై మాజీ మంత్రి శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ వైసిపి నాయకులతో కలసి గోరంట్ల పోలీస్ స్టేషన్కు చేరుకొని సీఐ బోయ శేఖర్ తో ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఇద్దరు డ్రైవర్లను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వాగ్వివాదానికి దిగారు, అలాగే పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి పోలీసులకు మంత్రి సవితమ్మకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోంగార్డు కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు,మంత్రి సవిత అండతో టిడిపి నాయకులు షఫీవుల్లా, మైనుద్దీన్ లు మహిళ హోమ్ గార్డు సుగాలి ప్రియాంక వేధిస్తున్నారని సెల్ఫీ వీడియో తీసుకుంటూ కూల్ డ్రింక్ లో

మిగతా 3లో...

# తుమ్మలలో రైతు సేవా కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ప్రారంభం

- ❖ సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ రైతులు తక్కువ ఖర్చుతో ఆధునిక పరికరాలు పొందాలి మంత్రి సత్య కుమార్ యాదవ్
- ❖ ఇళ్ల నిర్మాణం కొత్త పింఛన్లు కోసం ప్రత్యేక చర్యలు : పరిటాల శ్రీరామ్
- ❖ గతంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు : జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ప్రారంభిస్తున్న మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నాయకులు

**ధర్మవరం రూరల్ అక్టోబర్ 06 ప్రభాతవార్త**

ధర్మవరం మండల పరిధిలోని తుమ్మల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పలు అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పార్టీ నాయకులు రైతులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుమ్మల గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ఇవాళ మూడు ముఖ్య కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి అందులో రైతుల అభ్యున్నతికి రూ. 23.94 లక్షలతో నిర్మించబడిన రైతు సేవా కేంద్రం, ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం రూ. 20.8 లక్షలతో నిర్మించబడిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై అవగాహన కల్పించడం ద్వారా రైతుల వ్యయభారం తగ్గించడం ముఖ్యంగా ఉంది, రైతు సేవా కేంద్రం ద్వారా గ్రామ స్థాయిలో రైతులకు సబ్సిడీ విత్తనాలు, భూసార కార్డులు, హార్టికల్చర్ పరికరాలు, వ్యవసాయ యంత్ర పరికరాలు, సాగు పద్ధతులపై మార్గదర్శకత వంటి అన్ని సేవలు అందుబాటులోకి వస్తాయి, మంత్రి

మిగతా 4లో...

# సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురము కలెక్టరేట్ అక్టోబర్ 06 ప్రభాతవార్త**

సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై షెడ్యూల్ ఏర్పాటు చేసుకుని దాని ప్రకారం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జిఎస్టీ 2.0 సంస్కరణలు, సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోం దన్నారు. ఇందులో భాగంగా ఆయా శాఖల జిల్లా అధికారులు కార్యక్రమాల నిర్వహణపై షెడ్యూల్ ఏర్పాటుపై మానిటర్ చేయాలని, సోమవారం షెడ్యూల్ పూర్తి చేసుకుని మంగళ, బుధవారాల్లో యాక్టివిటీలు చేపట్టాలన్నారు. షెడ్యూలింగ్, డాక్యుమెంటేషన్ చాలా ముఖ్యమని, జిల్లా, మున్సిపల్, మండల, గ్రామ స్థాయిలో షెడ్యూల్ ఏర్పాటు చేసుకోవాలని, వారంలో యాక్టివిటీలు చేపట్టాలని, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓలు ఈ కార్యక్రమాలు జరిగేలా మానిటర్ చేయాలన్నారు. సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై మండల, మున్సిపాలిటీ స్థాయిలో పలుచోట్ల వివో మీటింగ్లు, ట్రాక్టర్ ర్యాలీల నిర్వహణ తక్కువగా వుందని, నిర్వహించిన వాటికి డాక్యుమెంట్ల అప్లోడ్ పెండింగ్ ఉందని, వాటిని ఈరోజులోపు పూర్తి చేయాలన్నారు. రెండవ వారంలో నిర్గహించే ఇంటింటికి జీఎస్టీ ఫలాలు జి.ఎస్.డబ్ల్యు.ఎస్ ప్రత్యేక సమావేశాల యాక్టివిటీలు, వర్క్ షాపులు పెండింగ్ లేకుండా చేపట్టాలన్నారు. సెలూన్లు, స్పాలు, యోగా సెంటర్లు, జిమ్ లకు జీఎస్టీ ధరల మార్పులపై ఫ్లయర్స్ పంపిణీ చేపట్టి అక్కడ ప్రదర్శించేలా చూడాలన్నారు. ఎంఎస్ఎంఈ యూనిట్లలో, ఆప్కో, లేపాక్షి, వన్ డిస్ట్రిక్ట్ వన్ క్యాంపెయిన్ ల పరిధిలో సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ఎగ్జిబిషన్ మరియు అవగాహన క్యాంపెయిన్లను నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో, అన్ని విద్యా సంస్థల్లో షెడ్యూల్ చేసుకోవాలని, కాంపిటీషన్లు నిర్వహించాలని, విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి అవగాహన కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ శాఖ ఆధ్వర్యంలో ఎప్పుడెప్పుడు యాక్టివిటీలు చేపడతారో షెడ్యూల్ చేసుకొని దానికి అనుగుణంగా మానిటర్ చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఇతర శాఖల అధికారులతో కమర్షియల్ టాక్స్ అధికారులు సమన్వయం చేసుకొని నిర్వహించాలన్నారు.

# జిల్లా పోలీస్ పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి 88 పిటీషన్లు

**జాప్యం లేకుండా చట్టపరిధిలో పరిష్కారం చూపాలి : జిల్లా ఎస్పీ పి.జగదీష్**



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ పి జగదీష్

**అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 6 ప్రభాతవార్త**

జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు అందజేసిన పిటీషనర్లు ఎస్పీ ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, చట్టపరిదిలో సత్వర న్యాయం అందించాల అని ఆదేశించారు. చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా ఎస్పీ తో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాణ్యతే ప్రామాణికంగా పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్) , అక్టోబర్ 6, ప్రభాతవార్త**

ప్రజలు ఎంతో నమ్మకంతో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా అందించే అర్జీలకు నాణ్యతే ప్రామాణికంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తోపాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్వో సూర్య నారాయణ రెడ్డి ఎస్డిసి రామసుబ్బయ్య, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన ప్రజల నుండి 205 అర్జీలు రాగా వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# విద్యాశాఖలో గవర్నమెంట్ ఆర్డర్లు కలకలం...!

**- ఒక స్కూల్ అసిస్టెంట్, ఒక ఎస్జీటీ టీచర్లకు ఆర్డర్లు**

**- గోప్యంగా కొనసాగుతున్న ప్రక్రియ**

**- అదే దారిలో మరికొందరు ప్రయత్నాలు**

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

విద్యాశాఖలో టీచర్స్ ట్రాన్స్ఫర్ గవర్నమెంట్ ఆర్డర్లు కలకలం రేపుతున్నాయి. ఐదు నెలల క్రితం ట్రాన్స్ఫర్స్ జరిగాయి. కానీ గోప్యంగా ఆర్డర్లు ఇస్తుండడం గమనార్హం. అదే దారిలో మరికొందరు టీచర్లు కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖలో కనేకల్ మండలం మాల్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు స్కూల్ అసిస్టెంట్ దేవన గోపమ్మను బుక్కరాయ సముద్రం మండలం సిద్ధరాంపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు, మడకశిర ప్రాంతంలో పనిచేస్తున్న ఎస్జీటీ టీచర్ రాధమ్మను నల్లమాడ ప్రాంతానికి బదిలీ చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ గత శనివారం గవర్నమెంట్ ఆర్డర్స్‌ను జారీ చేసింది. అయితే ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే ఆ ఇద్దరు టీచర్లు సోమవారం కొత్త స్కూల్లో జాయిన్ అయి మిఠాయిలు పంచడం జరిగింది. దీంతో ఈ విషయం బయటికి రావడంతో జిల్లా విద్యాశాఖలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ ఏడాది మేలో టీచర్ల బదిలీలు జరిగాయి. అయితే ఇద్దరు టీచర్లు కోరుకున్న స్థానాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తూ గర్నమెంట్ ఆర్డర్స్ రావడం తీవ్ర చర్చకు దారితీసింది. అయితే ఉమ్మడి జిల్లాకు సంబంధించి దాదాపు 28 మందికి ఆర్డర్స్ వచ్చే అవకాశం ఉన్నాయని, అందులో ఒక్కో నియోజకవర్గానికి రెండు చొప్పున ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ వస్తున్నట్లు ఉపాధ్యాయులు చర్చించుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న కమిషనర్, కౌన్సిలర్లు





ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డును తాడిపత్రి మున్సిపల్ కమీషనర్, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు అందుకున్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీ కేటగిరిలో రాష్ట్రంలోనే తాడిపత్రి మున్సిపాలిటీ మొదటి స్థానం దక్కించుకుంది. ఇందులో భాగంగా ఈ అవార్డును తాడిపత్రి మున్సిపల్ వైస్ చైర్మన్లు తలారి అరుణ, షేక్షావలి, 30వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున, మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకున్నారు.

# ప్రజల సమస్యలు తప్పక పరిష్కరిస్తాం

**జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్**



దివ్యాంగుల వద్దకే వచ్చి సమస్యలు ఆలకిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**పుట్టపర్తి (కల్చరల్), అక్టోబర్ 06, ప్రభాతవార్త**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అందే సమస్యలకు తప్పక పరిష్కారం చూపుతామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తమ సమస్యలు, విన్నవించేందుకు దివ్యాంగులు వచ్చిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ వారి వద్దకే వెళ్లి వారి పరిస్థితులు, సమస్యను అడిగి తెలుసుకున్నారు . సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి కి 65 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరించారు. అనంతరం ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారించి న్యాయపరమైనటువంటి వాటికి సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు , మహిళా పిఎస్ స్టేషన్ డిఎస్పి ఆదినారాయణ, ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## పశు వధశాలలను తొలగించిన అధికారులు



జెసిబిలతో తొలగిస్తున్న దృశ్యం

హిందూపురం అక్టోబర్ 6 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలో పరిగి రోడ్డు కంపోస్ట్ యార్డ్ పక్కన నిర్వహిస్తున్న పశు వధ శాలలను పోలీస్, మున్సిపల్ శాఖ అధికారులు సోమవారం తొలగించారు. ఉన్నత స్థాయి అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు రావడంతో రెండు రోజుల కిందట ఈ కేంద్రాలను అధికారులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వాటిని అలాగే వదిలేయకుండా తొలగించేందుకు నిర్ణయించారు. స్వచ్ఛందంగా మీరే తొలగించుకోవాలని లేనిచో తమ సిబ్బందితో వాటిని కూల్చివేస్తామని అధికారులు నిర్వాహకులకు స్పష్టం చేశారు. ఆ తర్వాత తొలగింపు ప్రక్రియ ప్రారంభమై ముగిసింది. వీటిని జెసిబి లతో కూల్చివేసే సమయంలో అడ్డుకునేందుకు నిర్వాహకులు, మద్దతుదారులు ఎవరైనా ప్రయత్నిస్తారేమోనన్న అనుమానంతో గట్టి పోలీసు బందోబస్తును అధికారులు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డిఎస్పి మహేష్ ఇతర పోలీసు అధికారులు దగ్గరుండి ఈ ప్రక్రియ నిర్వహించారు.

## దారి విషయమై ఎస్ఐ కు వినతిపత్రం

డి.హిరెహాళ్ అక్టోబరు 6 ప్రభాతవార్త

డి.హిరెహాళ్ మండలం కళ్యం గ్రామం నుండి దొడగట్టకు గ్రామంకు వెళ్లే రహదారి నిర్మాణంను రాయదుర్గం పట్టణం కు చెందిన భూ యజమానులు అడ్డుకుంటున్నారని ఎస్సై గురుప్రసాద్ రెడ్డి కి కళ్యం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం మం మండల పరిషత్ల పరిధిలోని కళ్యం గ్రామానికి చెందిన ప్రజలు గంగన్న, తెదేపా నాయకులు తిప్పేస్వామి తదితరులు వినతిపత్రం అందించి సమస్యను పరిష్కరించాలని ఎస్సై ను కోరారు. గ్రామ సమీపంలోని సచివాలయం కు ఈ దారి మీదుగా వెళ్లాల్సి ఉంటుందని సచివాలయం పక్కన రాయదుర్గం గ్రామానికి చెందిన వాజిద్ సాబ్, ఇబ్రహీం, నాగరాజు, తిప్పేస్వామి లు నాలుగు ఎకరాల పొలం కొనడం జరిగిందని ఇక్కడ దారి లేదని అడ్డు చెబుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ దారికి సీసీ రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు అంగీకరించారని సిసి రోడ్డు వేయకుండా ఈ నలుగురు అడ్డగిస్తున్నారని ఈ సమస్యకు పరిష్కారం చూపి గ్రామ ప్రజలకు న్యాయం చేకూర్చాలని వారు ఎస్సై కు విజ్ఞప్తి చేశారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

హిందూపురం టౌన్ అక్టోబర్ 06 ప్రభాతవార్త



ఎంపీడీవో ఆనంద్ ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్

హిందూపురం మండలం నూతన ఎంపీడీవో గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో ఆనంద ప్రసాద్. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో సరస్వతి పదోన్నతి పై వెళ్లడంతో రోద్దంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో ఆనంద్ ప్రసాద్ ను ఉన్నతాధికారులు ఇక్కడికి బదిలీ చేశారు. దీంతో ఆయన హిందూపురం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హిందూపురం డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు స్వాగతం పలికారు.

## కిరికెరలో బంగారం వెండి చోరీ

హిందూపురం టౌన్ అక్టోబర్ 06 ప్రభాతవార్త

హిందూపురం మండల పరిధిలోని కిరికెర వద్ద ఎడ్విన్ అనే వ్యక్తి ఇంట్లో 13 గ్రాముల బంగారం, పది తులాల వెండి చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు దసరా సెలవుల నిమిత్తం ఊరికి వెళ్లారు దీంతో ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దండగలు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ చేశారు. కుటుంబ సభ్యులు ఊరికి వెళ్లి ఇంటికి రాగా ఇంటిలో చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్,సి,ఆర్,టి డాక్టర్ వెంకటేశ్వరరావు

హిందూపురం టౌన్ అక్టోబర్ 06 ప్రభాతవార్త

సమాజ నిర్మా ణంలో ఉపాధ్యా యుల పాత్ర కీల కమని ఎస్,సి, ఆర్,టి డాక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. హిందూ పురం సమీపంలో ని బిట్స్ ఇంజనీ రింగ్ కళాశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, హిందూపురం ఎంఈఓ గంగప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యా బోధనతోపాటు క్రమశిక్షణ, సంస్కృతిక, సాంప్రదాయాలు ఎంతో ముఖ్యమనిఅన్నారు.కాలానుగుణంగా పాఠ్యాంశాలను నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని తెలిపారు. నూతన ఉపాధ్యాయులకు ప్రభుత్వం గతంలో లేని విధంగా ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం ఎంతోతోడ్పాటు అందిస్తోందని వాటినినూతన ఉపాధ్యాయులు సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. ఈశిక్షణకార్యక్రమంలో శేషాచలం, లక్ష్మీదేవి, ఎస్సార్ బాబా, భారత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధులు దుర్వినియోగం పై విచారణ చేపట్టండి

కంబదూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న వైసీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు

కంబదూరు ఎంపీడీవో కార్యాలయంలో భారీగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయినట్లు సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కదిరి దేవరపల్లి హనుమంతరాయుడు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2016 నుండి 2109 వరకు హార్టికల్చర్, ఉపాధి హామీ , హౌసింగ్, పశుసంవర్ధక వంటి శాఖల్లో గతంలో చేసిన పనులకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కొంతమంది ఉపాధి హామీ సిబ్బంది అక్రమంగా వేరే ఖాతాల్లోకి మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందన్నారు . ప్రభుత్వ నిధులు లబ్ధిదారులకు ,రైతులకు చేరకుండా అధికారులు విక్రేతలను సృష్టించి ఎంపీడీవో ప్రమేయం లేకుండా ఖాతాల్లోకి జమ చేసేందుకు ప్రణాళిక రూపొందించారని ఆయన వెల్లడించారు. జిల్లా డ్వామ పీడీ స్పందించి నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు.

## మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు విజయవంతం చేయండి



మాట్లాడుతున్న వాల్మీకి అధ్యక్షులు బండి

రాయదుర్గం అక్టోబరు 6 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలో నిర్వహించనున్న మహర్షి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలను, కళ్యాణ మండపం ప్రారంభోత్సవమును విజయవంతం చేయాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి కృష్ణప్ప కోరారు. మంగళవారం7న మహర్షి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు, కోటలో మారెమ్మ దేవాలయం వద్ద నిర్మించిన నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జయంతి వేడుకలు, కళ్యాణ మండపం ప్రారంభోత్సవం కు ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపు రం పార్లమెంటు మాజీసభ్యులు తలారిరంగయ్య కార్యక్రమంకు హాజరవుతున్నారని ఆయనతెలిపారు. జయంతి వేడుకలు 9 గంటలకు రాయదుర్గం పట్టణం లోని శాంతినగర్‌లో ఉన్న శ్రీచంద్రబాబు నాయుడు పార్కులోని భక్త కన్నప్పకు పూజలు అనంతరం జయంతి ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. శాంతినగర్ నుండి కోటలోని వాల్మీకి కళ్యాణ మండపం వరకు వాల్మీకి జయంతి ర్యాలీ నిర్వహించి 12.15 గంటలకు కళ్యాణ మండపం ప్రారంభోత్సవం ఎమ్మెల్యే,ఎంపీ, మాజీఎంపీల చేతలమీదుగా నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కళ్యాణ మండపం నిర్మాణం కు చేయూతనందించిన దాతలు, నియోజకవర్గంలోని వాల్మీకి బాంధవులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు ఇదే తమ ఆహ్వానంగా భావించి మహర్షి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు, కళ్యాణ మండపం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొని కవరేజీ చేయవలసినదిగా విన్నపం. దయచేసి వీలు కల్పించుకుని ఈ కార్యక్రమాన్ని కవర్ చేయవలసిందిగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ పథకం అమలు నిర్వహణపై గ్రామసభ




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బ్రహ్మసముద్రం అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఎంపిడిఓ ఆధ్వర్యంలో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంనందు పనులు గుర్తింపుకొరకు గ్రామసభ నిర్వహించడమైనది. సదరు గ్రామసభనందు సంబంధిత అధికారులుపనులకు సంబంధించిన విధివిధానాలను వివరించడమైనది. ఆ విధివిధానాలను అనుసరించి పలువురు గ్రామస్తులు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావడం జరిగింది సదురు కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా స్థానిక జడ్పిటిసి సభ్యురాలు ప్రభావతమ్మ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ కూడా జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకం ఉపయోగించుకుని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియపరిచారు. ఈ కార్యక్రమం నందు పంచాయతీ కార్యదర్శి డి రాజేష్. టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతరాయుడు, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొనడం అయినది.

## స్మశాన వాటిక కబ్జా చేశారంటూ ఆర్డీవోకు వినతి

కంబదూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



సమస్యను ఆర్డీవో వసంత బాబుకు తెలియజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కంబదూరు మండలం ములకనూరులో సర్వే నంబర్ 542 లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ స్థలంలోని స్మశాన వాటిక ఆక్రమణలకు గురవుతుందని ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. ఇటీవల కొందరు అక్కడ చిన్న గుడి కట్టారన్నారు. ఆ గుడి ముసుగులో స్మశాన వాటికను కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో ఆర్డీవో వసంత బాబుకు వారు వినతిపత్రం అందజేశారు. స్మశాన వాటిక స్థలం కబ్జా చేయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లాఅధ్యక్షులు సాకే గురుమూర్తి, ప్రజా సంఘాల నాయకుడు డాబా రమేష్, ఎమ్మార్పీఎస్ కంబదూరు మండల అధ్యక్షులు గంపలరామాంజి, సన్న, తిరుమలేష్, గోపాల్, ఏ.తిమ్మరాయుడు,తిమ్మరాయుడు, బాబు,రఘు, నాగరాజు, చరణ్, అభి, జాకి,దిలీఫ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యాబ్యాసంకు విరాళం వితరణ

డి.హిరెహాళ్ అక్టోబరు 6 ప్రభాతవార్త

విద్యార్థిని విద్యుబ్యాసం కొనసాగింపుకు బాల మేధావి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఒకరోజు వేతనం విరాళంగా అందించారు. మంగళవారం డి.హిరెహాళ్ మండలం కల్యం గ్రామంలోని బాల మేధావి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యాభ్యాసం కొనసాగింపుకు విరాళం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బాల మేధావి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ అందించిన వివరాల మేరకు బ్రహ్మ సముద్రం మండలం గుండిగానపల్లి గ్రామానికి చెందిన బోయ ఆంజనేయులు కూతురు జి. హేమలత ప్రకాశం జిల్లా మార్కాపురం చైతన్య కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నందు బి.ఎస్సి నర్సింగ్ మూడవ సంవత్సరం చదువుతోందన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి వదిన సహకారంతో చదువును కొనసాగిస్తున్న నేపథ్యంలో ఇటీవలే వదినను కూడా కోల్పోయి అనుకోని ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ముందుకు సాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థిని చదువు మధ్యలోనే ఆగిపోతుందన్న సమాచారంను మురడి గ్రామానికి చెందిన బంధువుల ద్వారా తెలుసుకొని బంధువుల కోరిక మేరకు ఆ పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థిని విద్యభ్యాసం కొనసాగింపుకు రూ. 18 వేలు ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన చెప్పారు. విద్యార్థిని తనకు ఆర్థిక సహాయాన్ని అందించిన బాల మేధావి యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందం కు కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన ఉపాధ్యాయ బృందం

## ఆర్డీటి సేవల పునరుద్ధరణకై ఉద్యమానికి సిద్ధం

-రాజకీయ, ప్రజా సంఘాలు ఏకతాటిపైకి రావాలి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

గుంతకల్లు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఆర్డీటి సేవల పునరుద్ధరణకై ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ తెలిపారు. సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ, ప్రజా, కుల సంఘాల నాయకులు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఆర్డీటి సంస్థ చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగు నింపిన ఏకైక సంస్థ ఆర్డీటి అన్నారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ విరాళాలను అనుమతించకపోవడంతో సేవలు ఆగిపోయాయన్నారు. ఎంతోమంది ప్రజాప్రతినిధులు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ నెల 10 నుండి మున్సిపల్ కార్యాలయం ముందు సామూహిక దీక్షలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. 18న పెద్దఎత్తున ప్రజా ప్రదర్శన నిర్వహించి కేంద్ర హోం శాఖకు తెలిసేలా నిరసన చేపడతామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆర్డీటి సేవలను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు, ఏఐటియుసి జిల్లా నాయకులు మహేష్, మండల కార్యదర్శి రాము రాయల్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, నాయకులు దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల మేజర్ పంచాయతీ వశమైన...స్వర్ణ ఆంధ్ర అవార్డు

-మంత్రి సత్యకుమార్, కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి చేతుల మీదుగా ప్రదానం -గోరంట్ల సర్పంచు సరోజా నాగేనాయక్, ఈఓ సుబ్రహ్మణ్యంకు అందజేత



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచు

గోరంట్ల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఈ ఏడాది జనవరి నుండి అక్టోబర్ వరకు పది నెలలపాటు ప్రతి నెలా మూడవ శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణలో జిల్లాస్థాయిలో గోరంట్ల మేజర్ పంచాయతీ అగ్రస్థానంలో నిలిచి స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపిక అయినట్లు సర్పంచు సరోజా నాగేనాయక్, ఈఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి చేతుల మీదుగా గోరంట్ల సర్పంచు సరోజా నాగేనాయక్, ఈఓ సుబ్రహ్మణ్యంలు అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలను పాలకులను భాగస్వామ్యం చేసుకొని నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతమై జిల్లా స్థాయిలో అవార్డు దక్కించుకోవడం ఆనందంగా ఉందని పంచాయతీ పాలకవర్గం ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి ద్వారా ప్రతి ఇంటికి ఉపశమనం




సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

కేంద్రం తీసుకువచ్చిన సూపర్ జిఎస్‌టి సంస్కరణల ద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, తహశీల్దార్ పుణ్యవతి, వ్యవసాయాధికారి ముస్తాక్‌అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జిఎస్‌టి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంస్కరణ ద్వారా మేకింగ్ ఇండియాకు ఊతమిస్తుందని, దేశీ ఉత్పత్తులను ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. తద్వారా ప్రతి కుటుంబానికి లాభం కలుగుతుందని వారు వివరించారు. జిఎస్‌టి ద్వారా కలిగే ఉపయోగాలను వారు వివరించారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధశాఖలసిబ్బంది పాల్గొన్నారు.

## జిఎస్టీ తగ్గింపుపై విస్తృత ప్రచారం

గుమ్మఘట్ట అక్టోబర్ 06 ప్రభాతవార్త



జిఎస్టీ పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రములో క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలియజేసి జి ఎస్టీ తగ్గుదలవల్లపేదలకు,చిరు వ్యాపారులకు కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. అదేవిధంగా మెడికల్ షాపులు, వస్త్ర దుకాణాలు, కిరాణా,దుకాణాలు తదితర వ్యాపార ప్రదేశాలను సందర్శించి, వ్యాపారులు, ప్రజలతో మమేకమై జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభాలను స్వయంగా వివరించారు. ప్రజల్లో అవగాహన పెంచే విధంగా ప్రతి వ్యాపార ప్రదేశంలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపిడిఓ జయరాములు ఏపిఓ సూరేష్ క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ అధికారులు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ ను సన్మానించిన టిడిపి నాయకులు



ఎంపిడిఓ ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

గుమ్మఘట్ట అక్టోబర్ 06 ప్రభాత వార్త

మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నూతనంగా బాధ్యత లు స్వీకరించిన ఎంపిడిఓ జయరాములు ని సోమవారం మండల కార్యాలయం లో టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు మండలంలోని నెలకొంటున్న సమస్యలు పరిష్కారం విషయం పై పరిష్కారించాలని కోరారు ఈ కార్యక్రమంలో వడ్డే హనుమన్న, వడ్డే హనుమంతప్ప,గౌడ,ఈరన్న, పాపారాయుడు, గంగన్న, తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలాలకు లీజు మొత్తాల వసూళ్ళకు నిర్ణయం..!

-స్థలాల అక్రమ కేటాయింపులను రద్దు చేయాలన్న లోకాయుక్త ఆదేశాలతో పంచాయతీ తీర్మానం

-స్థలాల క్రమబద్దీకరణకు పంచాయతీరాజ్‌శాఖ మంత్రి, కమీషనర్‌కు తీర్మాణం పంపాలని నిర్ణయం



ఉరవకొండ మేజర్ పంచాయతీలో జరిగిన అత్యవసర సమావేశం దృశ్యం

ఉరవకొండ అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకు చెందిన ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు కేటాయించిన పబ్లిక్ పర్పస్ స్థలాలకు లీజు మొత్తాలను నిర్ణయించి వసూళు చేయాలని పంచాయతీ పాలకవర్గం నిర్ణయించింది. మేజర్ గ్రామ పంచాయతీలో కోట్ల రూపాయలు విలువైన పబ్లిక్ పర్పస్ స్థలాలను అ క్రమంగా ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా కేటాయించారని వాటిని రద్దు చేయాలని పట్టణానికి చెందిన ఒక అనే వ్యక్తి లోకాయుక్తకు పిర్యాదు చేశారు. దీంతో లోకాయుక్త వెంటనే స్పందించి స్థలాల అక్రమ కేటాయింపులను రద్దు చేయాలని ఆదేశించిన క్రమంలో సోమవారం మధ్యాన్నం మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో పంచాయతీ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ మాట్లాడుతూ లోకాయుక్త ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ కమీషనర్, డీపీవో నుండి వచ్చిన లేఖల సారాంశాన్ని అత్యవసర సమావేశంలో సభ్యుల దృష్టికి తెచ్చారు. పాలకవర్గం వార్డు సభ్యులతో చర్చించిన అనంతరం గత 25 నుంచి 30 సంవత్సరాల నుండి పంచాయతీ స్థలాలను ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు పంచాయతీలో తీర్మాణాలు చేసి కేటాయించిన మాట వాస్తవమని అయితే ఇప్పుడు ఉన్నఫలంగా కేటాయింపులను రద్దు చేస్తే అనేక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఏర్పడుతాయి కాబట్టి వాటికి నిబంధనల మేరకు లీజుకు ఇచ్చి పంచాయతీకు ఆదాయం పెంచుకోవాలని సభ్యులు తీర్మాణించారు. ఇందుకు అనుమతులు ఇవ్వాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి, కమీషనర్‌కు తీర్మాణ ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించినట్లు కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ సమావేశం అనంతరం విలేఖరులకు వెల్లడించారు.

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపికైన బిసలమానేపల్లి పంచాయతీ

లేపాక్షి, అక్టోబర్ 6 ప్రభాతవార్త




అవార్డును అందుకుంటున్న పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు

లేపాక్షి మండలంలోని బిసలమనేపల్లి పంచాయతీ జిల్లా స్థాయిలో ఉత్తమ స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపికైంది. దీంతో సోమవారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతులు మీదుగా పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు అవార్డు అందుకున్నారు. ఇందులో భాగంగా పంచాయతీ పరిధిలో అన్ని వీధులను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తతో సంపద తయారు చేయడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించే విధంగా అవగాహన కార్యక్రమాల ర్యాలీలు నిర్వహించడంతో జిల్లాలో బిసలమనేపల్లి పంచాయతీకి ఉత్తమ స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందచేశారు. పంచాయతీని అభివృద్ధి చేయడంలో పంచాయతీ సర్పంచు నాగేంద్ర, ప్రజలు సహాయ సహకారాలు అందించడంతో జిల్లా ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కిందని పంచాయతీ కార్యదర్శి రమేష్‌బాబు తెలిపారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహన ర్యాలీ



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఏఓ శ్రీలత ఆధ్వర్యంలో సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ నరసింహనాయుడు, ఏఓ శ్రీలతలు మాట్లాడుతూ సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై రైతులకు ట్రాక్టర్లు, విడి భాగాలు, డ్రోన్‌లు, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రిప్పులు, స్ప్రింక్లర్లపై 7శాతం నుండి 13శాతం వరకు జిఎస్‌టి తగ్గిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ ట్రాక్టర్ పనిముట్లు, డ్రోన్లు, స్ప్రేయర్ల స్టాళ్లను ఏర్పాటు చేశారు. అనంతరం ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, జనసేన మండల అధ్యక్షులు బాలాజీ, సింగిల్ విండో అధ్యక్షులు నరసింహప్ప, సీనియర్ నాయకులు సూర్యప్రకాష్, గోవిందు, డిష్‌మంజు, డైరీ శ్రీరామప్ప, గనిబిపల్లి శివశంకర, బ్యాంకు నాగరాజు, అనిల్, షేక్షావలి, అంగడి అంజి, అధికారులు, ఆర్ఎస్‌కె సిబ్బంది, మండల రైతులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్,శిశు గృహ నందు ఖాళీ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం..

కొత్తచెరువు అక్టోబర్ 6 ప్రభాతవార్త



మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రమీల

శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా ఐ సి పి ఎస్ మరియు శిశు గృహ నందు ఖాళీగా ఉన్న పోస్టుల కొరకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని మహిళ మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారి ప్రమీల ఓ ప్రకటనలో తెలిపారు ఈనెల 9వ తేదీ నుంచి అక్టోబర్ 25 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు అర్హులైన అభ్యర్థులు ఆయా ఉద్యోగుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు గడువు దాటిన అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుల స్వీకరించబడవు, .https:// sri Sathya sai.ap.gov.in వెబ్సైట్ నుంచి దరఖాస్తును డౌన్లోడ్ చేసుకోవలెను పూర్తి చేసిన దరఖాస్తులను గడువులోపు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అందజేసి రసీదు పొందవాలని అభ్యర్థులకు సూచించారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ కి కృతజ్ఞతలు



ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ని సత్కరిస్తున్న శైలజ

బుక్కరాయసముద్రం అక్టోబర్ 6 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ కి మార్కెట్ యాడ్ వైస్‌చైర్మన్ బుక్కరాయసముద్రం శైలజ ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ని సోమవారం వారి నివాసంలో కలిసి మార్కెట్‌యాడ్ వైస్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యేని శాలవా, బొకేలతో సత్కరించి కృతజ్ఞతలు తెలి పారు. వారితో పాటు శింగనమల మార్కెట్‌యాడ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, కమిటి డైరెక్టర్లు నారాయణ స్వామి, ఈశ్వరయ్య, విజయలక్ష్మి ఎమ్మెల్యేని సత్కరించి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి నాయకులు పసుపుల శ్రీరామిరెడ్డి, పొడరాళ్ళ రవీంద్ర, టిడిపి అధికార ప్రతి నిధి ఓబులపతి, బండి బాలు తదితిరులు పాల్గొన్నారు.

## న్యాయవాది కిషోర్ పై కేసునమోదుచేసి శిక్షించాలి

బుక్కరాయసముద్రం అక్టోబర్ 6 ప్రభాతవార్త

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై చెప్పు విసేరేందుకు ప్రయత్నించిన మతోన్మాది న్యాయవాది కిషోర్ పై కేసు నమోదుచేసి వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగ కెవిపిఎస్ నాయకులు మాట్లడుతూ ఈ దుర్మార్గమైన ఘటన పై జిల్లా వ్యాప్తంగా నిరస నలు తెలపాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో సేచ్చగా తమ అభిప్రాయాలు చెప్పుకునే అవకాశం కూడ లేకపోవడం భాదాకరం, అత్యున్నత పదవులో ఉన్నవారికే ఇలాంటి అవమానాలు జరిగేతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి, సనాతన ధర్మం పేరుతో కులవ్యవస్థను పెంచేందుకు మనువాద మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఆ దుర్మార్గమైన ఆలోచనతోనే ఇలాంటి దాడులు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరుగుతున్నాయి. పాలక ప్రభుత్వలు ఇలాంటివాటిని అరికట్టే ప్రయత్నం చేయకపోగ ముద్దాయిల పై కేసునమోదుచేసి శిక్షించడం లేదువారిని కాపాడేందుకు ప్రయత్నం చెయ్యడం వలనే ఇలాంటి దుర్మార్గాలు పెరుగుతున్నాయన్నారు.

## సమాచార హక్కు చట్టం అమలుపై ప్రజా సంఘాల అభిప్రాయ సేకరణ



రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలో సమాచార హక్కు చట్టం అమ లుపై జిల్లా అధికారుల వైఖరి గురించి ప్రజాసంఘాల అభిప్రా యాలను సోమవారం సేకరించా రు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో సమాచార హ క్కు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.హోన్నూరప్ప, ఫైట్ ఫర్ రైట్స్ కెపి.రాజు, సమాచార హక్కు చైతన్య వేదిక అధ్యక్షులు రాయల్ కొండయ్యలు పాల్గొ న్నారు. సమాచార హక్కు జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ మాట్లా డుతూ.. సమాచార హక్కు చట్టం 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 21వ సంవత్సరం అవి ర్భావ దినోత్సవం సందర్భంగా 13వ తేదీ టవర్‌క్లాక్ నుంచి కలెక్టర్ ఆఫీస్ కార్యాలయం వరకు ప్రజా సంఘాల అందరు ర్యాలీగా వెళ్లా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు సంయుక్త కార్యదర్శి కమిటి సభ్యులు ఆదేశాల మేరకు పాల్గొన్నారు.

## ప్రముఖ ఐటీ సంస్థ విప్రో జూటూరు ప్రీతీ ఫేజ్-2 లో ఎంపిక



ఎంపికైన విద్యార్థినికి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ అండ్ పిజి కళాశాల బిఎస్సి విద్యార్థిని జూటూరు ప్రీతీ (డబ్ల్యూఎల్‌పి- వర్క్ ఇంటిగ్రేటెడ్ లర్నింగ్ ప్రోగ్రా మ్) ఫేజ్ - 2 లో ఎం పికైనట్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లా డుతూ.. మా విద్యార్థిని జూటూరు ప్రీతి ప్రముఖ ఐటీ సంస్థ విప్రోలో ఉద్యో గావకాశం పొందడం మా కళాశాలకు గర్వకారణ మన్నారు. కాలేజీ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించేందుకు, ప్రఖ్యాత సంస్థల్లో అవకాశం పొందేందుకు తగిన విధంగా శిక్షణ ఇచ్చే దిశగా కళాశాల ఎల్లప్పు డూ కృషి చేస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో.ఎ.శ్రీనాథ్, ప్లేస్‌మెంట్ అధికారి యస్.సాయిరాం, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్లూరులో పంట కోత ప్రయోగాలు



పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె అక్టోబర్ 06ప్రభాతవార్త:

స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి అంచనాల కొరుకు సాధారణ పంట కోత ప్రయోగాలలో భాగ ంగా గార్లదిన్నె మండల కేంద్రం లోని కల్లూరు గ్రామ పొలాల్లో సోమవారం వేరుశనగ పంటకు సంబంధించి పంట కోత ప్రయో గం జిల్లా గణాంక అధికారి గిరి ధర్ పర్యవేక్షణలో నిర్వహించా రు.. పిల్ల శ్రీనాథ్ రైతు పొలంలో వేరుశనగ పంటను 25అడుగుల చుట్టూ కొలతలతో రెండు ప్రయోగాలు చేయగా మొదటి ప్రయోగంలో 3.620 కేజీలు రెండవ ప్రయోగంలో 4.850 కేజీలు దిగుబడి వచ్చిందని జిల్లా గణాంక అధికారి గిరిధర్ తెలిపారు.. ఈ ప్రయోగ నిర్వహణలో గార్లదిన్నె మండలం సహాయ గణాంక అధికారి విజయ్ కుమార్, అగ్రికల్చర్ సహాయ కురాలు శ్రీజ, గ్రామ రెవెన్యూ సహాయకుడు నాగరాజు, ఆ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు...

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : ఎస్ఎఫ్ఐ




మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం విరమిం చుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గనే నాయక్ భవన్‌లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. విద్యా రంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫల మైం దన్నారు. చివరికి విద్యను పేద, మధ్య తరగతి వారికి అందకుండా నిర్వీ ర్యం చేసేవి ధంగా అడుగులు వేస్తోందన్నారు. నిర్మాణంలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను 66 సంవత్సరాపాటు కారుచౌకగా ప్రైవేటు వారికి కట్టబెడుతు న్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి ఓ. పరమే ష్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పి 15 నెలలు కావస్తున్న 6,400 కోట్లు విడుదల చేయాల్సి ఉండగా 400 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. వెంటనే మొత్తం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు డు తరిమెలగిరి, సహాయ కార్యదర్శులు వెంకీ, భీమేష్, హారుణ్ రషీద్, శాంతిరాజ్, నగర నాయకులు సాయి, మహేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించటమే ఎమ్మెల్యే గుమ్మనూరు లక్ష్యం

### - టిడిపి నాయకుల వెల్లడి - పూర్తైన సిసి రోడ్డు కల్వర్టును పరిశీలించిన టిడిపి నాయకులు



పూర్తైన సిసి రోడ్డు, కల్వర్టును పరిశీలిస్తున్న టిడిపి నాయకులు.

పామిడి, అక్టోబర్ 06 ప్రభాతవార్త

ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసార సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, ఆపార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీ వకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని 5వ వార్డు ప్రభుత్వ పాఠశాల వద్ద 14వ ఆర్థక సంఘం నిధులతో పూర్తి చేసిన సి.సి.రోడ్డు, కల్వర్టును సోమ వారం టిడిపి నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తుండగా గుంతకల్లు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం నియోజకవ ర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని ఈక్రమంలో వారిద్దరి ఆశయాలకు అనుగుణంగా టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అభివృద్ధిలో పామిడి రూపురేఖ లను మార్చేందుకు అడు గులు వేస్తూనే ప్రజా సంక్షేమమే లక్ష్య ంగా పట్టణంలో అనేక అభివృద్ధి పనులను చేయిస్తుం డటం గర్విం చదగ్గ విష యం అన్నా రు. ఈకార్య క్రమంలో నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బా షా, నాయకులు అప్పన్నగారి కుమా ర్, పసుల శ్రీరాములు, యూనిట్ ఇన్‌చార్జ్ ఎర్రగుడి జిలాన్, నారా య ణస్వా మి, అంజనే యులు, బెలుగం షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ఆర్డిటి సేవలకు ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరించాలి

### - జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్




మాట్లాడుతున్న సిపిఐ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్




తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అంజదేస్తున్న సిపిఐ రైతు సంఘం నేతలు

శింగనమల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

పేదల పెన్నిధి ఆర్డిటి సేవలకు ఎఫ్‌సిఆర్ఏను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం శింగనమల సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ అధ్యక్ష తన మండల తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా కులాలు, మతాలు బేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలను హక్కున చేర్చుకున్న సంస్థ ఏదైనా ఉందంటే ఫాదర్ ఫెర్రర్ స్థాపించిన ఆర్డిటి సంస్థ. అటువంటి సంస్థకు ఫారిన్ నిధులు రాకుండా పేదల భవిష్యత్తును నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచన అని, ఇప్పటికైనా ఆర్డిటి సంస్థ చేసిన గుర్తు చేసుకోవా లాన్నారు.

ఆర్డిటి గొప్పదా, ప్రభుత్వ సేవలు గొప్పవా ఒక్క సారి ఆలోచించు కోవా లని, పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అరకొర మందులు ఇచ్చి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నా మని ప్రభు త్వాలు చెబుతున్నా మన్నారు. అదే ఆర్డిటి అయితే బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరు గైన వైద్యం అందించి ఎనలేని సేవలు అందిస్తోం దన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్‌సిఆర్ఏను పునరుద్దరించాలని సిపిఐ పార్టీగా తాము డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు చేనేత మధు, చికెన్ బాషా, రైతు సంఘం మండల అధ్యక్షులు కె.చంద్ర శేఖర్, కార్యదర్శి భయన్న, నారప్ప, లలితమ్మ, రామసుబ్బారెడ్డి, నాగభయన్న, రామాంజి నేయులు, ఆదెన్న, లక్ష్మానాయక్, వెంకటేష్‌నాయక్, నాగలక్ష్మి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై ఐ.ఈ.సి. క్యాంపెయిన్




పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

కూడేరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇంటెన్సిఫైడ్ ఐ.ఈ.సి. క్యాంపెన్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు, క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాటుకు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు, ఏపీశాక్స్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది. అలానే హెచ్.ఐ.వి/ఎయిడ్స్ కరపత్రాలు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిం ది. ఈ కార్యక్ర మంలో లింక్ వర్కర్ రాజేశ్వ రి, హెచ్.ఎం లక్ష్మినా యుడు, ఆశ వర్కర్ సరోజమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లేడీ హోమ్ మినిస్టర్ పాలనలోనే... లేడీ హోంగార్డుకు రక్షణ ఏది..!!



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న దృశ్యం.



పార్టీ శ్రేణులతో ర్యాలీగా వస్తున్న మాజీమంత్రి.

( మొదటి పేజీ తరువాయి ) పురుగుల మందు కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఇంత వరకు కేసు నమోదు చేయలేదని ఆరోపించారు, గిరిజన మహిళకు న్యాయం చేయాలని గిరిజనులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఉషశ్రీ చరణ్ గోరంట్ల పోలీస్ స్టేషన్ సిఐ శేఖర్ దగ్గరకు వెళితే, మహిళా హోంగార్డు పై లేనిపోని నిందలు వేయడం జరిగిందన్నారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, టిడిపి నాయ కులు మహిళలపై దాడులు చేయడం పనిగా పెట్టుకున్నారన్నారు, మంత్రి సవిత సొంత ఇలాకాలో మహిళల పట్ల బాధ్యత వహించకుండా, ఒక మహిళ అయ్యుండి ముద్దాయిలకు అండగా నిలబడడం సిగ్గుచేటుగా ఉం దన్నారు, జగనన్న ప్రభుత్వంలో మహిళల కు ఏ చిన్న సమస్య వచ్చినా మహిళల కోసం బాధ్యతగా నిలబడి, మహిళల కోసం దిశ యాప్ ను ఏర్పాటు చేసి మహిళలకు అండగా ఉంటామన్నారు, మహిళా పోలీస్ సుగాలి ప్రియాంకకి వేధించిన ముద్దాయిలను అరెస్టు చేసి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని ఉషాశ్రీ చరణ్ అన్నారు, ఈ సంఘటనపై నేషనల్ అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో సోమందేపల్లి జడ్పిటిసి అశోక్, బంజారా సంఘం అధ్యక్షులు అంజి నాయక్, మండల కన్వీనర్ వెంకటేష్, ఉపసర్పంచ్ రాజారెడ్డి, రఘురాం రెడ్డి, అశ్వర్థ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, సంపత్ కుమార్, రంగారెడ్డి, భయ పరెడ్డి, సత్యనారాయణ, రమణ రెడ్డి తో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి

( మొదటి పేజీ తరువాయి ) ఒక్కరూ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాకు స్వచ్ఛత పై అవార్డు రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వచ్ఛతను పాటించాలని పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్లాస్టిక్ వద్దు తగ్గించు అని పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా ఉండాలన్నారు.

స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం రావాలని అన్నారు. పరిశుభ్రతే లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. స్వచ్ఛతపై వచ్చిన అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత శిల్పారామం ఆవరణలో ఏర్పాటుచేసిన వైద్య ఆరోగ్యశాఖ స్టాల్ ను, ఐ సి డి ఎస్ ఏర్పాటుచేసిన స్టాల్ ను సందర్శించి స్టాల్ లో ఉన్న వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్. అనంతరం స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమం చివరిలో అవార్డు గ్రహీతలకు మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఏ శాంప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛత కార్పొరేషన్ డైరెక్టర్లు పర్వీన్ భాను, మంజునాథ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంట నమోదు..25 వరకు గడువు పెంపు

### - మండల అధికారి ఎన్.అన్వేష్‌కుమార్




ఎన్.అన్వేష్‌కుమార్

శింగనమల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా రైతులు తాము సాగు చేసిన పంటలు, సంబంధిత వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ నెల 25వ తేది వరకు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటల నమోదుకు గడువు పొడిగించడం జరిగింద న్నారు. కావున సంబంధిత రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి రైతులు పంట నమోదును చేయించుకోవాలని, వరి మొక్కజొన్న, వేరుశనగ, కంది, పత్తి, మొదలగు పంటల రొను గోలుకు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి అన్నారు. కావున రైతులందరూ తప్పనిసరిగా పంటలు నమోదు చేయించుకోవాలన్నారు.

## వ్యక్తి కనబడుట లేదు - సిఐ కౌలుట్లయ్య



ఆదెప్ప (ఫైల్‌ఫోటో)

శింగనమల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని సి.బండమీదపల్లి గ్రామానికి చెందిన కాయల ఆదెప్ప (60) అనే వ్యక్తి కనపడుటం లేదని సిఐ కౌలుట్లయ్య తెలిపారు. సోమవారం ఆయన పత్రరికా ప్రకటన విడుదల చేస్తూ బండ మీదపల్లి గ్రామానికి చెందిన లేట్ వీరపాపన్న కుమారుడు కాయల ఆదెప్ప సెప్టెంబర్ 19వ తేది ఉదయం 7:30 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి మరల ఇంటికి రాలేదని, ఎవరై నా ఇతని ఆచూకీ తెలిసిన యెడల కింది ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయా ల్సిందిగా ఆయన తెలిపారు. శింగనమల ఎస్ఐ 9346010580, శింగన మల సిఐ 9346010558, అతని కుమారుడు సతీష్ 9491944240.

## ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీకి అభినందనలు

### - ఆర్డిటి కోసం మేము సైతం కమిటీ సభ్యులు



ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీకి కరపత్రం అందజేస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీని ఆర్డిటి కోసం మేము సైతం కమిటీ సభ్యులు సోమవారం కలిసి అసెంబ్లీ సమావేశాల్లో ఆర్డిటి సంస్థ జిల్లాలో చేసిన సేవలు విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు, మహిళల అభివృద్ధి గురించి మాట్లాడి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏను వెంటనే రెన్యూవల్ చేయాలని మాట్లాడినందుకు ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సేవ్ ఆర్డిటి, ఆర్డిటి కోసం మేము సైతం కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి కోసం మేము సైతం కమిటీ సభ్యులు డా.ఎస్‌కె తిరుపాల్, లోలూరు కుళ్లాయప్ప, రాచేపల్లి పాండురంగ, తూముచర్ల నరసింహులు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆ దేశాల మేరకు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం మండల అధికారులు ఉపాధి హామీ సిబ్బంది పంచాయితీ కార్యదర్శిలతో సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్‌పై ఎంపిడిఓ భాస్కర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కరపత్రాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహరాజు, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, ఏపిఓ భాగ్యలక్ష్మి, పి-4 కో కన్వీనర్ రామలింగ, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ చాటిన జడ్పీ హైస్కూల్ విద్యార్థి



స్టేట్ కాంపిటీషన్‌కి అర్హత సాధించిన పుష్పవతి

కూడేరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పుష్పవతి అను విద్యార్థి అనంతపురం జిల్లాలో శనివారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో స్టేట్ కాంపిటీషన్‌కి అర్హత సాధించినట్లు పాఠశాల పిడి అక్కులప్ప విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి స్టేట్ కాంపిటీషన్‌కి అమ్మాయి అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు అమ్మాయిని అభినందించారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం విజ్ఞాపన సభను విజయవంతం చేయండి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త

1998 ఎంటిఎస్ ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం ఈనెల 11వ తేది శనివారం ధర్నాచౌక్ విజయవాడలో తలపెట్టిన విజ్ఞాపన సభను విజ యవంతం చేయుటకు వేలాది మంది ఉపాధ్యాయులు తరలి రావాలని ఎంటిఎస్ ఉపాధ్యాయుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చల్లా రామాంజినేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుటాల శ్రీనివాసులు, పి.నాగేశ్వరా వ్, వెంకటనాయుడు, గోపాల్‌నాయుడు మొదలగు ఉపాధ్యాయులు కోరారు.

04ATP06_04ATP06.qxd 06-10-2025 PM 11:35 Page 1



# ప్లాస్టిక్ రహిత సత్యసాయి పుట్టపర్తి జిల్లాగా మారుద్దాం

## స్వచ్ఛ్ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమంలో ప్రజలకు పిలుపునిచ్చిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, అక్టోబర్ 06, ప్రభాతవార్త

ప్లాస్టిక్ రహిత జిల్లాగా సత్యసాయి పుట్టపర్తినీ తీర్చిదిద్దుదామని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి శిల్పారామంలో సోమవారం స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డ్స్ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం పుట్టపర్తిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు ఇక్కడి నుంచే నాంది పలుకుతామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు అనేక వ్యాధులకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి నిర్మూలనకు ప్లాస్టిక్ నిషేధమే ప్రథమ కర్తవ్యం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్లాస్టిక్ నిషేధిత పుట్టపర్తిగా మార్చి కాలుష్యం లేని పట్టణంగా మారుద్దామని తెలిపారు.

అదేవిధంగా స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్ర మంలో భాగం గా వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయ కులను మాత్రమే వాడే విధంగా ప్రజల్లో చైతన్యం రావాలని కోరారు. అలాగే ఈ దీపావళికి కాలుష్యం లేని టపాసులు వాడాలని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు వల్ల కాలుష్యం పెరిగి వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు. వీటి వల్ల ప్రజలకు అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉందని వీటి వాడకాన్ని తగ్గిం చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని కోరా రు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల నేటి సమాజంలో క్యాన్సర్ బారిన బడి ఎక్కువ మంది మృత్యువాత పడుతు న్నారని ఆవేదన వ్యక్తం



ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, మాజీ మంత్రి

చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా పూర్తి గా తగ్గించాలని కోరారు. అదేవిధంగా పుట్టపర్తి నియోజక వర్గంలో అన్ని ప్రభుత్వ కార్యా లయాలు పాఠశాలలో ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామని పేర్కొన్నారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి మొక్కలు పెంపకాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లాస్థాయి అవార్డు కార్యక్రమంలో కదిరి మున్సిపాలిటీ, చిలుమత్తూరు పంచాయతీ కార్యాలయం తోపాటు పలువురికి అవార్డులను మరియు ప్రశంస పత్రాలను అందజేశారు.

# కృష్ణ జలాలను అన్ని చెరువులకు అందించడమే మా లక్ష్యం

## - ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ అక్టోబర్ 6 ప్రభాతవార్త.

నియోజకవర్గంలో ఉన్నటువంటి చెరువులన్నింటికీ కృష్ణా జలాలను నింపడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు తెలిపారు.మడకశిర మండలం మణురు చెరువుకు కృష్ణా జలాలు హంద్రీనీవా కాలువ ద్వారా నింపడం జరిగింది. సోమవారం ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల మహిళలతో కలిసి వారి చేతులమీదుగా జలహారతి చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు మాట్లాడుతూ: ఎన్నికల ముందు మడకశిర ప్రాంత ప్రజలకు మాటివ్వడం జరిగింది కృష్ణ జలాలు తీసుకొస్తామని, గౌరవ ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మడకశిర గుండుమలకు వచ్చి నప్పుడు మాట ఇవ్వడం జరిగింది, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో చెరువులకు నీళ్ల నింపే కార్యక్రమం చేపట్టడం జరిగింద అని అన్నారు. ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో తమిళనాడు చివరిలో ఉన్నటువంటి కుప్పం కర్ణాటక చివరిలో ఉన్నటువంటి మడకశిరక ఆంధ్ర రాష్ట్రంలో చిట్టా చివర ఉంటాయి ఈ రెండు ప్రాంత రైతులను ఆదుకోవాలని రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇది ట్రైలర్ మాత్రమే ఆరంభం మాత్రమే ముగింపు అమరాపురం మడకశిర చివర ఉన్న ఆగళికి కృష్ణ జలాలు నింపే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఎల్లప్పుడూ రైతుల పట్ల , అపారమైన విశ్వాసంతో ఉంటారని రైతు మేలు కోసం హంద్రీనీవా సృజల స్రవంతి ద్వారా కరువు సీమను సస్యశ్యామల చేయాలని అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ నివేదికలు తెప్పించుకొంటూ చెరువులకు నీరు నింపే కార్యక్రమం చేపట్టారని ముఖ్యమంత్రి ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. గత వైసిపి పాలకుల నిర్లక్ష్యం వల్ల మడకశిర ప్రాంతానికి కృష్ణ జలాలు రావడం ఆలస్యం అయిందని గత ఐదు సంవ త్సరాలలో హంద్రీనీవా కాలు వలో కంపచెట్లు తొలగింపు పూడికతీత వంటి కార్యక్రమాలు చేసి ఉంటే ఈపాటికి అమరా పురం వరకు నీళ్లు వచ్చేవని ఐదు సంవత్సరాలు వైసిపి ప్ర భుత్వం వారు చేసిన వైఫ ల్యం వల్ల ఇప్పుడు ఆలస్యం అయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక శ్రద్ధతో హంద్రీనీవా ప్రాజెక్టు పనులు వేగవంతం చేయడంతో హంద్రీనీవా కాలువలో ఉన్న పూడిక, కంపచెట్లు తొలగిస్తూ చెరువులకు నీటిని నింపే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలోనే గుడిబండ, అమరాపురం, తదితర చెరువులకు కృష్ణమ్మ జలాలు నీటిని నింపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా జలహారతి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.వ ుఖ ్యమంత్రి నాయకత్వంలోని మడకశిర ప్రాంతానికి బైపాస్ కెనాల్ ద్వారా దాదాపు 160 చెరువులకు కూడా హంద్రీనీవా జలాలు నింపడం జరుగు తుందని అన్నారు.మడకశిర ప్రాంతంలో రైతులకు సాగునీరు అందిస్తే బం గారు పంటలు పండిస్తారు, ఇలాంటి బృహత్తర కార్యక్రమం కేవలం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వల్లే జరిగిందని మడకశిర ప్రాంత ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, వక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సింగల్ విండో అధ్య క్షులు మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు క్లస్టర్ ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శులు, రైతు సంఘాల నాయకులు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు కూటమి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



మనూరు చెరువులో సీఎం చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ల ఫ్లెక్సీలతో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి.

# ధర నిర్ణయించకుండా భూసేకరణ ఎలా చేస్తారు..?

## రెవెన్యూ అధికారులను అడ్డుకున్న రైతులు.. రాస్తారోకో

హిందూపురం అక్టోబర్ 6 ప్రభాతవార్త

రైతుల అనుమతి లేకుండా పరిశ్రమల కోసం ప్రభుత్వం చేస్తున్న భూసేకరణ ప్రక్రియను వందలాది మంది రైతులు అడ్డుకుని ఆందోళనకు దిగిన సంఘటన సోమవారం ఉదయం హిందూపురం మండలం నందమూరి నగర్ లో చోటుచేసుకుంది. చలివెందుల మణుగూరు బీరేపల్లి పంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాల నుంచి భూసేకరణ చేసేందుకు కొన్ని నెలలుగా అధికారులు తతంగం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో హంద్రీనీవా కాలువ ఉండడంతో పరిశ్రమల ఏర్పాటుకు సులువు అవుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ నేపథ్యంలో రెండు రోజుల కిందట రెవిన్యూ శాఖ ఈ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో దండోరా వేయించి ంది. పట్టాదారు పాస్ పుస్తకాలు, బ్యాంకు పాస్బుక్ జిరాక్సు తీసుకొని ఈనెల 6న నంద మూరి నగర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన శిబిరాల వద్దకు వచ్చి రైతుల అందజేయాలని దండోరాలో వెల్లడించారు. భూ సేకరణ ద్వారా కోల్పో యే ఎకరా భూమికి ఎంత ధర ఇవ్వనున్నారు.. ఈ ప్రాంతం లో ఏ ఫ్యాక్టరీలు వస్తాయి.. మొదలగు వాటిపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా, గ్రామ సభలు కూడా నిర్వహించకుండా ఏకపక్షంగా ప్రభుత్వం తీసుకు ంటున్న చర్యలను రైతు సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధారెడ్డి తీవ్రంగా ఖండించారు. వివిధ గ్రామాల నుంచి వందలాది మంది రైతులు నంద మూరి నగర్ కు చేరుకొని రెవెన్యూ అధికారులను అడ్డుకొని నిలదీస్తూ వాగ్వాదానికి దిగారు. తమదేమీ లేదని తాసిల్దార్ చెబితేనే తాము ఇక్కడికి వచ్చామని వారు బదులిచ్చారు. అధికారులు ఏర్పాటు చేసిన టెంట్ల వద్దకు రైతులు ఎవరు వెళ్లకుండా ఐక్యంగా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోకి దిగారు. దీంతో హిందూపురం గోర ంట్ల ప్రధాన రహదారిపై కొ ద్దిసే పు వాహన రాక పోకలు నిలిచి పోయాయి. ఆందోళన తీవ్రం కావడం తో చేసేదేమీ లేక



రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులు

వీఆ ర్వోలు అక్కడి నుంచి వెనుదిరిగారు. వివిధ పంచాయతీల పరిధిలో రైతులను ఏమాత్రం సంప్రదించకుండా వేలాది ఎకరాల సేకరణకు ప్రభుత్వం నిర్ణయించడం ఏక పక్షమని రైతులు మండిపడ్డారు. భూ సేకరణ చట్టం 2013 ప్రకారం రైతు లకు పరిహారం ఇవ్వాలని సిద్ధారెడ్డి, చిన్నారెడ్డి తదితరులు డిమాండ్ చేశారు. దశాబ్ద కాలం క్రితం తమ భూములను కోల్పోయి కాలువకు ఇస్తే ఇప్పుడేమో మొత్తం భూమిని లాగేసుకుంటూ పరిశ్రమలకు రెడ్ కార్పెట్ పరచాలని చూ స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు తమ వ్యతిరేకం కాదని అయితే వేటిని ఇక్కడ ఏర్పాటు చేస్తారో దాని వల్ల తమ రైతు కుటు ంబాలకు ఉపాధి అవకాశాలు గ్యారెంటీ ఉన్నాయా మొదలగు ప్రశ్నల తమ లో ఉన్నాయని ఉన్నతాధికారులు స్పందించి దీనికి సరైన సమాధానాలు చెప్పకపోతే ఆందోళన ఉధృతం చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

# సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్సైలు,

## మహిళా ఏఎస్సైలకు ఆత్మీయ ఘన వీడ్కోలు - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 6 ప్రభాతవార్త

జిల్లా స్పెషల్ బ్రాంచి ఎస్సై లోకనాథచౌదరి, ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ రాజు, అనంతపురం రూరల్ మహిళా ఏఎస్సై వరలక్ష్మిలు పదవీ విరమణ పొందారు. ఈ ముగ్గురిని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ పి జగదీష్ మాట్లాడుతూ మీరు ఇంత నిబద్ధతగా సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో విధులు నిర్వర్తించారు .అంటే దాని వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల కంటే పోలీస్ శాఖలో పదవీవిరమణ అనేది ప్రత్యేకం. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమన్నారు.

ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఏ అవసరమున్నా పోలీసుశాఖ తోడుగా ఉంటుందన్నారు. శేషజీవితంలో ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించి కుటుంబ సభ్యులతో సంతో షంగా జీవితం గడపాల ని ఆకాంక్షించారు. ఈకార్యక్ర మంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకం ఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాల నాధికారి రవిరాంనాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, సరోజ మరియు పదవీ విరమ ణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు .



పదవి విరమణ పొందిన పోలీసులకు ఘనంగా వీడ్కోలు పలికిన ఎస్పీ

# వాటర్ ప్లాంట్లకు క్యాటగిరి -2 నుంచి 3కి మార్చాలని విద్యుత్ అధికారులకు వినతి

అనంతపురం, అక్టోబరు 06 ప్రభాతవార్త

వాటర్ ప్లాంట్ నిర్వాహకులు విద్యుత్ సమస్యను పరిష్కరించాలని క్యాటగిరి -2 నుంచి 3కి మార్చాలని అనంతపురం జిల్లా వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు తిరుపతిలోని విద్యుత్ శాఖ ఉన్నతాధికారి సంతోషిరావును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భ ంగా వారు ప్రకటన విడుదల చేస్తూ ఎన్నో ఏళ్లుగా జీవనోపాధి నిమిత్తం వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేసి ఇంటింట్టికి తిరుగుతూ వాటర్ క్యాన్లను విక్రయిస్తూ జీవనం సాగించి జీవనం సాగించేవాళ్లకు కమర్షియంలో నుంచి విద్యుత్‌ను మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు. నాణ్యత ప్రమాణాలను పాటి స్తూ నానా విధంగా నిబంధనలకు అనుగుణంగా ఎంతో మానసిక ఒత్తిడికి గురై నిరంతరం శ్రమిస్తూ వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు తీవ్ర మానసకి ఒత్తిడులకు గురౌతూ జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంత స్పందించిన విద్యుత్‌శాఖ అధికారి సంతోష్‌రావు మా ట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు న్యా యం చేస్తానని హామి ఇచ్చి నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వాటర్ ప్లాంట్ అసోసి యేషన్ అధ్యక్షుడు రామ్మోహన్, ఉపాధ్యక్షుడు హరీష్, వాటర్ ప్లాంట్ యజ మానులు మురళితో పాటు తిరుపతి జిల్లాలోని వాటర్ ప్లాంట్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



తిరుపతి విద్యుత్ ఉన్నతాధికారి కార్యాల యం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న నాయకులు

# వాల్మీకులందరూ కలిసికట్టుగా ఉండి మన హక్కులను కాపాడుకుందాం

## సమాజంలో అన్ని రంగాల్లో వాల్మీకులు అభివృద్ధి చెందాలి - వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ వచ్చేలా పార్లమెంట్ సభల్లో గళం విప్పుతా - అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ.

రొద్దం. అక్టోబర్ 6 ప్రభాతవార్త.

మండల కేంద్రమైన రొద్దంలో గత మూడు రోజులుగా వాల్మీకి విగ్రహానికి వేద పండితులతో విశిష్ట పూజలు గావించి పాలాభిషేకం పూలాభిషేకం కుంకు మార్చనలు తదితర పూజా కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజున వాల్మీకి విగ్రహావిష్కరణకు అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు ఉమ్మడి జిల్లా వాల్మీకుల కుల పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విగ్రహావిష్కరణ చేపట్టారు ఈ కార్యక్రమానికి వాల్మీకుల సంఘం అధ్యక్షుడు వి చంద్రశేఖర్ అధ్యక్షత వహించడం జరిగింది. అనంతరం కుల పెద్దలు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో వాల్మీకులందరూ సమిష్టిగా మన హక్కులను కాపాడుకుందామని పార్టీలకతీతంగా అందరం కలిసి కట్టుగా ఉండి సమాజ ంలో అన్ని రంగాల్లో ముందుకు పోయే విధంగా కార్యాచరణ చేపట్టాలని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా ఢిల్లీ స్థాయిలో గర్జిద్దామని పార్లమెంట్ సమావేశాలు కూడా నా గళం విప్పుతానని తెలియజేశాడు మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాల్మీకులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించేందుకు మా వంతు కృషి చేస్తామని మీరు మరింత ముందుకు పోయే విధంగా ప్రభు త్వం దృష్టికి తీసుకు వెళ్తా మని తెలియజేయడం జరిగింది జిల్లా నలు మూలల నుండి వచ్చిన కుల పెద్దలు మాట్లాడుతూ వాల్మీకులం దరం కలిసిక ట్టుగా ఉండి మనము కన్న కలలు సహకారం చేసుకుందామని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మన హక్కులను కాపాడుకుందాం అని తెలియజేశారు వాల్మీకి విగ్రహావిష్కరణ సందర్భంగా వాల్మీకులు డీజే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా యువకులు మహిళలు పాల్గొని నృత్యాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ బంగారు కృష్ణమూర్తి సింగల్ విండో అధ్యక్షులు వీరాంజనేయులు వెంకటరత్నం పొగాకు రామచంద్ర కుంటిమద్ది రంగయ్య ఈశ్వరయ్య శ్రీరాములు సూర్యనారాయణ మాధవ నాయుడు చిన్నపయ్య నరహరి వెంకటరామిరెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ అశ్వత్ నారాయణ క్లస్టర్ ఇంచార్జ్ సిద్ధన్న వాల్మీకి సంఘం సభ్యులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు



వాల్మీకి గ్రహావిష్కరణ కార్యక్రమంలోపాల్గొన్నఅనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు

# ఘనంగా వడ్డే ఓబన్న 179వ వర్ధంతి వేడుకులు

అనంతపురం అక్టోబరు 06 ప్రభాతవార్త

.బ్రిటీష్ పాలకులపై పోరాడి మృతి చెందిన స్వాతంత్ర్య సమరయోదుడు అమరుడైన వడ్డే ఓబన్న మృతి చెంది వడ్డెర్లకు ఆదర్శప్రీయుడుగా నిలిచాడని వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు కొనియాడాడు. సోమవారం వడ్డే ఓబన్న 179వ వర్ధంతి సందర్భంగా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న దేశానికి చేసిన సేవలు, పోరాటాలను స్మరిం చుకుని ఆయన ఆశయాల కోసం ఎల్లవేళాల పనిచేసి వడ్డెర్లలో చైతన్యం కల్గిస్తామని, ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా నగరంలోని నడిమివంక గంగమ్మ గుడి పక్కన వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం ముఖ్యనేతలు మల్లెల జయరాం, దేవళ్ల మురళి, వడ్డె గోపాల్, వడ్డె వేణుగోపాల్,వడ్డే సుధాకర్, వడ్డే లక్ష్మన్న, వడ్డే వెంకటరాముడు, వడ్డే మంజునాథ, వడ్డె మారుతి,వడ్డే సూర్యప్ర కాష్, మంజుల, నారాయణ, వడ్డే నంది బాగేపల్లి వెంకట రాముడు, బాగేపల్లి వడ్డే రమ ణ, రుద్రంపేట వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న వడ్డెర్ల సంఘం నాయకులు

# నేడు పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పూల శివ ప్రసాద్ ప్రమాణ స్వీకారోత్సవం

కొత్తచెరువు అక్టోబర్ 6 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రం కు చెందిన పూల శివప్రసాద్ పార్టీ ఆదేశాల మేరకు పార్టీలో అందరిని సమన్వయం చేసుకొని అనేక కార్యక్రమాలు చేయడంలో మంచి పేరు సంపాదించుకున్నారు జనసేన పార్టీలో మంచి క్రమశిక్షణతో ఎదిగి పలువు రుమన్న నలు పొందారు, పార్టీ కూడా ఆయనను గుర్తించగలిగింది పార్టీ లో జనసైనికు నీ నుంచి మండల కన్వీనర్ , పుట్టపర్తి వ్యవసాయ మార్కె ట్ యార్డ్ చైర్మన్‌గా సముచిత స్థానం కల్పించడం జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రము కు చెందిన జనసేన మండల కన్వీనర్ పూల శివప్రసాద్ పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా మంగళవారం ఉదయం 10 గంటలకు ధర్మవరం రోడ్డు కొత్తచెరువు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆయన ఏఎంసీ చైర్మన్ గా మరియు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయను న్నారు. ఈ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర ,జిల్లా, నియోజకవర్గ మండల ముఖ్య నేతలు జనసేన టిడిపి బిజెపి నాయకులు రానున్నారు ప్రమాణ స్వీకారోత్సవానికి నియో జకవర్గ జనసైనికులు తెదేపా జనసేన నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చైర్మన్ శివప్రసాద్ పిలుపునిచ్చారు.



పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్

# తుమ్మలలో రైతు సేవా కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ప్రారంభం

( మొదటి పేజీ తరువాయి ) గుర్తుచేశారు, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మవరం నియోజకవర్గంలో 29,000 మంది రైతులకు దాదాపు రూ. 9 కోట్ల సబ్సిడీతో విత్తనాలను సరైన సమయానికి అందించగా గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ కాలంలో నిలిపివేసిన డ్రిప్ ఇరిగేషన్, బిందు సేద్యం వంటి పథకాలను మళ్లీ పునరుద్ధరించి రైతులకు 90 సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ యంత్రాలను అందిస్తున్నట్లు వివరించారు, అలాగే రైతు భూమి ఆరోగ్యంగా ఉండే విధంగా భూసార పరీక్షలు నిర్వహించి సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయడం ద్వారా ఏ పంట ఏ భూమికి సరిపోతుందో నిర్ధారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు భారత ప్రభుత్వం భూసార హెల్త్ కార్డ్ పథకం, పీఎం కిసాన్ నిధి, పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా అనేక నిర్ణయాలు తీసుకోవడం ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 12 కోట్ల మందికి పైగా రైతులకు రూ3.80 లక్షల కోట్లను నేరుగా ఖాతాల్లో జమ చేయడం, పంట నష్టాన్ని ఎదుర్కొన్న రైతులకు పీఎం ఫసల్ బీమా యోజన కింద పరిహారం అందించడం గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ పథకాలను నిర్లక్ష్యం చేస్తుండగా మా కూటమి ప్రభుత్వం వాటిని మళ్లీ ప్రారంభించి రైతులకు లబ్ధి చేకూర్చడం ప్రధానంగా జరిగింది, ఆరోగ్య విభాగంలో మంత్రి అన్నారు ఆరోగ్యం పరమధనం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ఉద్దేశం గ్రామ స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు చేరవేయడం, 2018లో కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కింద 1,75,000 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు మంజూరు చేసినప్పటికీ గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తూ కేవలం రూ. 20.8 లక్షలతో నిర్మించగా మా ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లా మార్గదర్శకత్వంలో ఒక్క సంవత్సరంలో 1,200 కోట్ల నిధులను సమకూర్చి ఒక్కో ఆయుష్మాన్ మందిరానికి 55 లక్షల రూపాయల నిధులు కేటాయించగా అందులో 45 లక్షలు భవన నిర్మాణానికి, 10 లక్షలు రిక్రూట్మెంట్ మరియు వైద్య పరికరాలకు వినియోగించడం వీటి ద్వారా బీఎస్సీ నర్సింగ్ చేసిన యువతిని నియమించి గ్రామస్థులకు 14 రకాల పరీక్షలు 105 రకాల మందులు ఉచితంగా అందించడం, డయాబెటిస్ హైపర్‌టెన్షన్ వంటి దీర్ఘవ్యాధుల పరీక్షలు కూడా ఇంటి వద్ద నిర్వహించడం జరుగుతుందని చెప్పారు, అలాగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్, స్ప్రింక్లర్లు, సోలార్ పంపులపై జీఎస్టీని 18 నుండి 5 కి తగ్గించడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఆధునిక వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేసుకునే అవకాశం కలిగినదని ఉచిత వైద్య శిబిరం సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేయబడినదని ఆర్థోపెడిక్స్ గుండె సంబంధిత వ్యాధులు క్యాన్సర్ వంటి విభాగాల నిపుణ వైద్యులు సేవలు అందిస్తూ, తీవ్రమైన రోగులను బెంగళూరుకు తరలించి ఉచితంగా చికిత్స అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు అంతేకాకుండా ప్రతి గ్రామంలో అభివృద్ధి, ప్రతి ఇంటికి ఆరోగ్యం ఇదే లక్ష్యం, గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజల ఆరోగ్యం రైతుల సంక్షేమం దేశాభివృద్ధి మూలధనం అని పేర్కొన్నారఅనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అసంపూర్ణంగా నిర్మాణం అయ్యిన రైతు సేవా కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందని, ప్రజల డబ్బును దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవడం మారుమూల గ్రామాలకు కూడా వైద్య సేవలు అందించడం, రెండు మూడు గ్రామాలకు ఒకచోట హెల్త్ క్యాంపులు నిర్వహించడం ద్వారా ప్రజల వద్దకు వైద్యం తీసుకెళ్లడం సూపర్ సిక్స్ ఆటో డ్రైవర్లకు రూ 15,000 ఆర్థిక సాయం వంటి పథకాల ద్వారా వారికి ఆర్థిక బలం చేకూర్చడం, రాబోయే రోజుల్లో కొత్తగా పింఛన్లు, ఇళ్లు మంజూరు చేయడం గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో భూములకు ధరలు పెంచే పరిస్థితులను పరిశీలించి అర్హులైన వారికి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం లక్ష్యంగా ఉందని చెప్పారు తదనంతరం జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని, ప్రతి పథకం ద్వారా అర్హులైన అందరికి పార్టీ లకతీతంగా సహాయం అందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో చేపడతారని తెలిపారు ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య పరిసె సుధాకర్ మాధవరెడ్డి మెరుపురి రామ్మోహన్ నాయుడు, రాఘవరెడ్డి మహేష్ చౌదరి బీమ నేని ప్రసాద్ నాయుడు తదితర నాయకులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

## జిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి 375 అర్జీల స్వీకరణ

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 6 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా జాయింట్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ భవన్ లోనిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లోవివి ధసమస్యలపై ప్రజలు అందజేసిన 375 అర్జీలను జిల్లా జాయింట్ స్వీకరించారు.జాయింట్ కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా డిప్యూటీ కలెక్టర్లు రామకృష్ణారెడ్డి ,ఆనంద్, తిప్పే నాయక్, శ్రీనివాసులు, మల్లికార్జున, వ్యవసాయ శాఖ అధికా రి ఉమా మహేశ్వరమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా జిల్లాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార ్యక్రమంకు అధిక ప్రాధా న్యత ఇస్తోందని తెలి పారు. ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికా రులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారుల పైవిశ్వాసం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్